# సాయి పల్లవి 'ఏక్ దిన్'



నటి సాయిపల్లవి బాలీవుడ్‌పై దృష్టి పెడుతున్నది. ఇప్పటికే 'రామాయణ' చిత్రం చేస్తోంది. అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్‌తో కలిసి ఓ ప్రేమకథా చిత్రంలోను నటిస్తున్నది. దానికి నిర్మాత అమీర్‌ఖాన్. సునీల్‌పాండే డైరెక్టర్. ఈ సినిమాకు 'ఏక్ దిన్' అనే టైటిల్ ఖరారైందని అమీర్ వెల్లడించారు. సినిమాతో సాయిపల్లవి ఉత్తరాది యువతకు చేరువవుతుందని చిత్రబృందం పేర్కొంది. ఇటీవల విడుదలైన 'అమరన్' లో సాయిపల్లవి అద్భుతాభినయానికి సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సినిమా బాలీవుడ్‌లోను హిట్‌గా నిలిచింది.

# పీడ కల అయితే బాగుండు



యంగ్ బ్యూటీ ప్రజ్ఞా నగ్రా.. ప్రైవేట్ వీడియో లీక్ అయ్యిందనే వార్త వైరల్ గా మారింది. ఈ వ్యవహారంపై ఆమె స్పందించింది. టెక్నాలజీ అనేది మనకు సాయం చేయాలే తప్ప జీవితాలను నాశనం చేయకూడదు. వీడియో నిజం కాదని.. ఇదంతా ఓ పీడ కల అయితే బాగుండు అని అన్నది. దుర్మార్గమైన ఆలోచనలు ఉన్న వ్యక్తులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఓ చెత్త వీడియో సృష్టించారు. వరుసగా వస్తున్న ఆలోచనల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నాను. విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచిన వారికి రుణపడి ఉంటాను. నా పరిస్థితి మరే అమ్మాయికి రాకూడదని ప్రార్థిస్తున్నాను. ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సోషల్ మీడియా వేదికగా సూచించింది. సైబరాబాద్ పోలీస్, సైబర్ దోస్త్‌తో పాటు మహారాష్ట్ర సైబర్ పోలీసులను ట్యాగ్ చేస్తూ పోస్ట్ పెట్టింది. తెలుగులోకి 'లగ్గం' మూవీలో నటించింది నగ్రా.

# ఐటెం సాంగ్స్ ఇక చేయను



'పుష్ప 2'లో శ్రీలీల ఐటెం సాంగ్ చేసింది. ఆమెకు ఫస్ట్ ఐటెం సాంగ్. అందుకు కోటిన్నర పారితోషికం అందుకున్నట్టు వినికిడి. ఈ పాట చేయడం వల్ల శ్రీలీలకు బాగానే కలిసొచ్చింది. 'కిసిక్' సాంగ్ దేశ వ్యాప్తంగా ఓ ఊపు ఊపేస్తోంది. నార్త్ లోను శ్రీలీల పేరు మార్మోగుతోంది. దీంతో బాలీవుడ్ సినిమాల్లో నటించమంటూ కాల్స్ వస్తున్నాయట. మరోపక్క టాలీవుడ్లోను ఐటెం సాంగ్స్, స్పెషల్ సాంగ్స్ చేయమని భారీ పారితోషికాలతో ఆఫర్లు ఇస్తున్నారట. కానీ ఇక ఐటెం సాంగ్స్ చేయకూడదు అని డిసైడ్ అయ్యిందట. బాలీవుడ్లో యంగ్ హీరోల సరసన హీరోయిన్ గా చేసే ఛాన్స్ వస్తే చాలు అని ఆమె ఫీల్ అవుతున్నారు. కోలీవుడ్లో శివ కార్తికేయన్ వంటి హీరోల సరసన హీరోయిన్ గా నటించే ఛాన్సు దక్కించుకునే అవకాశం ఉందని టాక్.

# ది గర్ల్‌ఫ్రెండ్ టీజర్ ఎప్పుడంటే..



నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'పుష్ప-2' లో శ్రీవల్లి పాత్రతో సినీ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తన నెక్స్ట్ మూవీ 'ది గర్ల్‌ఫ్రెండ్' కు చెందిన ఒక తాజా విషయాన్ని చిత్ర యూనిట్ షేర్ చేసుకుంది. రష్మిక పాత్రకు సంబంధించిన టీజర్‌ను డిసెంబర్ 9న రిలీజ్ చేయబోతున్నట్లు ఓ పోస్టర్ ద్వారా వెల్లడించింది. ఇక ప్రేక్షకులు కూడా ఈ సినిమాలో ఆమె ఎలాంటి పర్ఫార్మెన్స్ ఇవ్వనుందా అని ఆసక్తిగా చూస్తున్నారు. 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రాన్ని రాహుల్ రవీంద్రన్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఇక ఈ సినిమాను పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు.